నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 19 జనవరి 2025 11 పేజీలు

# బ్యాంకర్ల మాయాజాలం..
# అన్నదాతలకు ప్రాణ సంకటం






**సూర్య రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల ఆత్మహత్యలు నివారించడానికి, రైతుకు రుణ విముక్తి కలిగించడానికి చేపట్టిన బృహత్కర కార్యక్రమం రైతు రుణమాఫీ పథకం.కానీ దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించని చందంగా బ్యాంకర్ల మాయాజాలంతో అన్నదాతలకు ప్రాణ సంకటంగా తయారయ్యింది ఈ పథకం.రైతులు తీసుకున్నది తక్కువ రుణం, కానీ బ్యాంకర్లు చూపేది ఎక్కువ రుణం.దీంతో రుణమాఫీ కావాల్సిన రైతులకు కాకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఓ పక్క రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల వరకు కచ్చితంగా రుణమాఫీ చేసి తీరుతామని చెప్పినప్పటికీ,రైతులకు బ్యాంకర్ల వేధింపులు తప్పడం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడిన అంశాల్లో రైతు రుణమాఫీ ప్రధానమైనది. 2లో

- రుణం తీసుకున్నది తక్కువ, బ్యాంకర్లు చూపేది ఎక్కువ
- రుణమాఫీ కానీ రైతులకు బ్యాంకర్ల వేధింపులు
- అధికారులు పట్టించుకోరు, ప్రభుత్వం మాఫీ చేయదంటు రైతుల ఆవేదన
- రెండు లక్షలు రుణమాఫీ చేయాలని రైతు సంఘాల డిమాండ్
- ఆందోళన చేపడుతామని రైతుల హెచ్చరిక

## సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా
# కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది

- గ్రామాల్లో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- 5 గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. శనివారం చిగురుమామిడి మండల కేంద్రంతో పాటు నవాబుపేట,కొండాపూర్, సుందరగిరి,రామంచ గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ (మిగతా 2లో)



## అక్రమ వెంచర్ల
# హద్దురాళ్ళు తొలగింపు...

**సూర్య మెట్‌పల్లి:-**

ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 6వ తేదీన "సూర్య" దినపత్రికలో అను 'మతి' లేని వెం చర్లు అనే వార్త కథనం ప్రచురితం కావడంతో మున్సి పల్ అధి, కారులు స్పందించి చర్యలు చేపట్టారు. మున్సి పల్ కమిషనర్ మోహన్ ఆదేశాల మేరకు మున్సి పల్ సిబ్బంది అక్రమ వెంచర్లలోని హద్దురాళ్లను జెసిబి సహాయంతో (మిగతా 2లో)



సూర్య ఎఫెక్ట్



# వైభవంగా త్యాగరాజ ఉత్సవాల నిర్వహణ

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మ లయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 72వ ఆరాధన ఉత్సవములను(మిగతా 2లో)



# బ్యాంకర్ల మాయాజాలం.. అన్నదాతలకు ప్రాణ సంకటం

**సూర్య, రాయికల్**

ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతు రుణమాఫీ హామీని నెరవేర్చేందుకు కృషి చేస్తూ, మూడు విడతల్లో రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసింది.మొదటి విడతలో లక్ష,రెండో విడతలో లక్షన్నర,మూడో విడుతలో రెండు లక్షల మేర రుణమాఫీ చేసి నట్లు తెలుపుతున్నప్పటికీ గ్రామాల్లో చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదు .కొన్ని కారణాల వల్ల కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు.ఆధార్ కార్డులు,బ్యాంకు పాస్‌బుక్‌లలో పేర్లు తప్పు కారణంగా కొందరు రైతులకు రుణమాఫీ కాలేదు.రేషన్ కార్డు ఉన్న వారికి రుణమాఫీ అవుతుందని రుణమాఫీలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఉంది. దీంతో రేషన్ కార్డులు లేని కారణంగా మరికొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదు. కాగా రైతు రుణమాఫీని జూలై 18న ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదటి విడతలో భాగంగా రూ.లక్ష వరకు రుణాలున్న 11 లక్షల 34 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల కోట్ల నిధులు జమ చేసింది. జూలై 30న రెండో విడతలో భాగంగా రూ.1 లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు రుణాలున్న 6 లక్షల 40 వేల మంది రైతుల ఖాతాల్లో రూ. 6 వేల 90 కోట్ల నిధులు జమ చేసింది. రెండు విడతల్లో కలిపి రూ. 12 వేల 224 కోట్లు విడుదల చేసింది. ఆగస్టు 17న ఇక మూడో విడుతలో భాగంగా రూ. 1.5 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు రుణాలున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే రూ. 2 లక్షలకుపైగా రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో డబ్బులు కానట్లు తెలుస్తోంది.కేవలం రూ. 2 లక్షల లోపు ఉన్నవారికే రుణమాఫీ సాయం అందినట్లు సమాచారం.

**రైతు తీసుకున్నది తక్కువ.. బ్యాంకర్లు చూపింది ఎక్కువ**

గ్రామాలలో చాలామంది రైతులు రెండు లక్షల లోపు పంట రుణాలు తీసుకున్నప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటన వెలువడిన వెంటనే బ్యాంకర్లు లాభాపేక్ష కోసం పంట రుణాలకు అదనంగా వడ్డీ కలిపి రైతుల ఖాతాలు 2 లక్షల పైగా ఉన్నట్లు చూపడంతో చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదు. దీంతో తాము తీసుకున్న తక్కువ రుణం అయినప్పటికీ బ్యాంకర్ల మాయాజాలం వల్ల ఎంతోమంది రైతులు నష్టపోవడం జరిగిందని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ అధికారులు రైతుల ఖాతాలను బ్యాంకర్ల ద్వారా తీసుకోవడం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, అంతేకాకుండా రుణమాఫీ కానీ రైతులను,బ్యాంక్ అధికారులు తరచూ ఇంటి వద్దకు వచ్చి తీవ్రంగా వేధిస్తున్నారని రైతులు వాపోతున్నారు.

**గ్రామాల్లో సగం మందికి కూడా రుణమాఫీ కాలేదు.**

రాయికల్ మండలంలో 32 గ్రామాలు ఉండగా, మండల వ్యాప్తంగా మొత్తం 14,000 మంది రైతులు ఉన్నారు.కాగా ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ చేయగా కేవలం 5788 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగినట్లు అధికారులు తెలుపుతున్నప్పటికీ,మండల వ్యాప్తంగా సగం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని ప్రతిపక్ష నాయకులు,రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ అధికారుల లెక్కల ప్రకారం మండల వ్యాప్తంగా మొదటి విడతలో 2831 మంది,రెండవ విడతలో 1499 మంది,మూడవ విడుదల 1458 మంది రైతులకు రుణమాఫీ జరిగినట్లు సమాచారం.కానీ క్షేత్రస్థాయిలో మాత్రం రుణమాఫీ జరిగింది చాలా తక్కువ మంది రైతులకు అని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.కాగ వివిధ కారణాలతో రైతుల నుండి వ్యవసాయ అధికారులు మండల వ్యాప్తంగా దాదాపు 450 ఫిర్యాదులు స్వీకరించినప్పటికీ,ఇంకా రైతులకు రుణమాఫీ కాకపోవడం పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**రెండు లక్షల వరకు రుణమాఫీ చేయకుంటే ఆందోళన చేపడుతాం..**

ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కచ్చితంగా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని, బ్యాంకర్ల భారీ నుండి రైతులను ఆదుకోవాలని, లేనియెడల రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అఖిలపక్ష నాయకులు పేర్కొంటున్నారు.అధికారపక్షంలో ఉన్న రైతులకు సైతం రుణమాఫీ కాకపోవడం పట్ల పలువురు రైతులు విస్మయం వ్యక్తం ాచేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రుణమాఫీ కానీ రైతుల నుండి ఖచ్చితమైన వివరాలు సేకరించి రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని లేకుంటే రోజువారి ఆందోళన చేపడుతామని,రానున్న ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని రుణమాఫీ కానీ రైతులు హెచ్చరిస్తున్నారు.

# సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది

(మొదటి పేజి తరువాయి)

ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపనలు చేశారు.నవాబుపేట గ్రామంలో 12 లక్షల రూపాయలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మికిరణ్, ఆర్డిఓ మహేష్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.కొండాపూర్ గ్రామంలో 15లక్షల రూపాయలతో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.సుందరగిరి నుండి వయా బంజరపల్లి మీదుగా చిగురుమామిడికి ఎక్స్ రోడ్ వరకు 22లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 35 లక్షలతో సిసి రోడ్లు,డ్రైనేజీ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు రెండు కోట్ల 95 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి, 45లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణానికి, చిగురుమామిడి బైపాస్ రోడ్డు నుండి లేకుండా వరకు కోటి 97లక్షలతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.రామంచ గ్రామంలో 12లక్షల రూపాయలతో చేపట్టి అంగన్వాడి భవనానికి మంత్రి శంకుస్థాపనలు పూర్తి చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగల్లో అభివృద్ధి చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తున్నానని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ వస్తుందని,దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.గ్రామాల్లో ఎక్కడైనా ప్రజలకు సమస్యలుంటే తన దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకురావాలని పేర్కొన్నారు.గ్రామాల్లో తాగునీరు సమస్య లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మండల స్పెషల్ ఆఫీసర్ డుమ్మా.**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము చేపట్టిన కార్యక్రమాల్లో చిగురుమామిడి మండల స్పెషల్ ఆఫీసర్ హాజరు కాకపోవడంతో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి ఎంపీడీవో దాసం మధుసూదన్ కి ఇంకొకసారి ఇలా జరగకూడదని, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు ప్రతి అధికారి హాజరు కావాల్సింది అని ఘాటుగా చెప్పారు. హాజరు కాని యెడల సస్పెండ్ చేయడం ఖాయమని, ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని చెప్పారు.

# మహిళా ప్రాంగణాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణ ాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ప్రాంగణంలో ఉన్న వివిధ భవనాలను, కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ప్రాంగణ అభివృద్ధిపై ఎమ్మె ల్యే సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంగణ అభివృద్ధికి గతంలో చేపట్టిన పనుల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతనంగా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్ర మాలపైన కూడా



ఆయన సంబంధిత అధికారు లతో చర్చించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు గుబురుగా పెరిగి ఉండటం గమనిం చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జేసీబీ సహాయ ంతో పిచ్చిమొక్కలను తొలగించే చర్యలు వెంటనే చేపట్టారు.ప్రాంగణంలో అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ మాట్లాడుతూ, ప్రాంగణం మరింత అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తు న్నామన్నారు. మహిళా ప్రాంగణాన్ని సక్రమం గా నిర్వహించడం ద్వారా మహిళల శిక్షణా కేంద్రాల అభివృద్ధితోపాటు వారి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు తోడ్పడతామన్నారు. ఈ ప్రాంగణం ఒక నూతన ఆర్థిక అభివృద్ధి కేంద్రంగా అవతరించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి, శిక్షణ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా అనేక చర్యలు తీసుకో నున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోర పల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి,పులి కృష్ణ, బుధారపు శ్రీనివాస్, పోలు రమేశ్, పోలు రాము, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ల హద్దురాళ్ళు తొలగింపు...

(మొదటి పేజి తరువాయి)

తొలగించారు. దీనితో పాటు స్వయంభు హనుమాన్ దేవాలయం వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఓ వ్యక్తి నిర్మిస్తున్న ఇంటి పిల్లర్లను కూల్చివేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ మోహన్ “సూర్య” దినపత్రిక రిపోర్టర్ తో మాట్లాడుతూ మెట్‌పల్లి మున్సిపల్ పరిదిలో రెండు చోట్ల ఏర్పాటు మాత్రమే చేసిన వెంచర్లకు అనుమతి ఉన్నదని మిగతా చోట్ల ఏర్పాటు చేసిన వెంచర్లకు అనుమతి లేదని అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ఇబ్బందులకు గురి కాకూడదని సూచించారు. అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇవ్వమని తెలిపారు.

# వైభవంగా త్యాగరాజ ఉత్సవాల నిర్వహణ

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూవేములవాడను కలల నిలయంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న సద్గురు త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలకు చరిత్ర ఉన్నదని, గత ఏడు దశాబాలుగా ప్రతి ఏటా ఆరాధన ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహించబడుతున్నామన్నారు. కళాకారులలో ఉన్నా కళలను వెలికి తీయడానికి త్యాగరాజ ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని, దక్షిణ కాశీగా పేరుగాంచిన రాజన్న ఆలయంలో 72 సంవత్సరాలుగా నిర్విరంగా కొనసాగడం అభినందనీయం అని కొనియాడారు. పెద్దలు సాంబయ్య ప్రారంభించిన ఈ ఉత్సవాలు నేటికీ నిర్విరామంగా కొనసాగుతున్నాయని, రామభక్తి పరవశంతో వేలాది మహత్తరమైన కీర్తన రచించారన్నారువారి జీవిత చరిత్రను భావితరాల తెలియజేయాలని, త్యాగరాజు 800 కీర్తనలు 24000 రచనలు రచించారని గుర్తుచేశారు.జగదానందకారక అనే కీర్తన ద్వారా శ్రీరాముని కున్న 108 పేర్లను ప్రస్తావిస్తూ ప్రఖ్యాత భక్తి విజయం నౌక చరితం అనే నాట్య రూపకాలను రచించాడని, త్యాగరాజ ఉత్సవాలు కళలను కాపాడుతూ, భక్తి భావం పెంపొందించడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు.కీర్తనల ద్వారా ఒక ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని, రాజన్న ఆలయాల్లో కళలను కాపాడే విధంగా సాంస్కృతిక కళాశాల నడపడం జరుగుతుందన్నారు.దానిని అప్ గ్రెడ్ చేసే దిశగా చర్యలు చేపడతామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారాలతో రాజన్న ఆలయంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుందని, రాజన్న భక్తులకు మెరుగైన వసతలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే భక్తులకు దృష్టిలో పెట్టుకొని మరో 100 సంవత్సరాలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని, రాజన్న ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.పొన్నం ప్రభాకర్, నా కోరిక రాజన్న ఆలయంలో అన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడం అని, 35 కోట్లతో అన్నదాన సత్రం ఏర్పాటు చేస్తుంనమనన్నారు.ప్రతీ రోజూ 10 వేల మంది భక్తులు భోజనం చేసేలా అన్నదాన సత్రం నిది 100 కోట్లకు పెంచేదుకు కృషి చేస్తున్నామని, మొన్న పొన్నం ప్రభాకర్ 45 లక్షలు,నేను 10 లక్షలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాచీన కళలను కాపాడే దిశగా చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు.

# గంగాధరలో ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసిన విద్యుత్ అధికారులు

**సూర్య గంగాధర**



గంగాధర మండలకేంద్రంలోని 9వ వార్డ్ లో ట్రాన్స్ఫార్మర్ లోడ్ సరిపోక కరెంట్ సమస్య ఉందని అక్కడి ప్రజలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతిపత్రం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాలమేరకు విద్యుత్ అధికారులు పరిశీలించి 25%ఎజ% ఉన్న ట్రాన్స్ఫార్మర్ బదులు 63 %ఎజ% ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యుత్ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంత్రి లత మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 19 జనవరి 2025



# రైతు భరోసా త్వరలో పంపిణీ చేస్తాం

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రైతు భరోసా త్వరలో పంపిణీ చేస్తాం అని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అర్బన్ రూరల్ మండలాలకు చెందిన 69 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 18 లక్షల రూపాయల విలువగల చెక్కులను, 108 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా మంజూరైన 1 కోటి 81 వేల రూపాయల విలువగల చెక్కులను జగిత్యాల పట్టణంలో పొన్నాల గార్డెన్స్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను



రుణ విముక్తి చేయటానికి తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 21 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేయటం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తాం. ప్రజలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండేలా జగిత్యాల ప్రాంత,నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు.అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు దశల వారీగా మంజూరు చేస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, ఎమ్మార్వోలు శ్రీనివాస్, రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్లు కొలుగురి దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి,నాయకులు సురేందర్ రావు,బాల ముకుందం,మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

## - టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల అర్బన్**

తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని చెప్పి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా



కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ఇప్పుడున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలోనే బిల్లుల చెల్లింపు కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు సంక్షేమ చట్టాలను ఉపయోగించుకోవాలి

## - సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ నాగేశ్వరరావు

**సూర్య మెట్‌పల్లి**

కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించ బడ్డాయని సంక్షేమ చట్టాలను కార్మికులు ఉపయోగించుకోవాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ నాగేశ్వరరావు. అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో లీగల్ సెల్ అథారిటీ ఆద్వర్యంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జ్ మాట్లాడుతూ వివిధ రకాల పనులు చేసే కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలను రూపొందించడం జరిగిందని. ఈ చట్టాలను అన్ని రంగాల కార్మికులు ఉపయోగించుకోవాలన్నారు. డ్రైవర్ కార్మికులు డ్రైవింగ్




లైసెన్స్ కలిగి ఉండాలని. ఏదైనా ప్రమాదాలు జరిగితే ఇన్సూరెన్స్ పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్మికులు త్రాగుడుకు బానిస కాకుండా పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ జీవించాలని పిల్లలను హుండా సత్య చదువులు చదివించాలని సూచించారు. కార్మికులు న్యాయపరంగా నేరుగా సలహాలు సూచనలు పొందవచ్చని. ఉచిత న్యాయ సేవలు అందజేస్తామని తెలిపారు.కార్మికులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని డిఎస్పీ రాములు అన్నారు. అంతకు ముందు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్జ్ నాగేశ్వర్ రావు ను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ నిరంజన్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ కృష్ణ సాగర్, ఎస్సైలు కిరణ్ కుమార్,రాజు నాయక్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రాంబాబు, ప్రధాన కార్యదర్శి వేణు, న్యాయవాదులు వెంకట నరసయ్య, వెంకటస్వామి, మన్నే గంగాధర్, జెడి సుధాకర్, స్రవంతి, శంకర్ రెడ్డి, శంకర్, రాందాసు, శేఖర్, ప్రశాంత్, వేణు, వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

# పేకాట ఆడేవారిపై కఠిన చర్యలు తప్పవు

**సూర్య మేడిపల్లి / భీమారం**

మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను శుక్రవారం రోజు అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న 13,820/- రూపాయలను స్వాదీనపరుచుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్యామ్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండల పరిధిలో ఎవరైనా పేకాట ఆడినట్లైతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొంటామని మేడిపల్లి, భీమారం రెండు మండలాల పేకాట రాయుళ్లను హెచ్చరించారు.

# తలసేమియా భాధితుల కోసం నేడు రక్తదాన శిభిరం

**సూర్య జగిత్యాల**

తెలంగాణలోని శ్రీనివాసు పేరు గల వారందరు కలిసి ఒక సంఘం ఏర్పాటు చేసుకుని ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఆదివారం జగిత్యాలలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధిత పిల్లలకు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసుకున్నామని శ్రీనివాసుల సంఘం ప్రతినిధి ఏఎస్సై రాజేషుని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ రోడ్‌లో గల జగిత్యాల రెడ్డి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం 9 గంటలకు తలసేమియా భాదిత పిల్లల కోసం మెగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశామని ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరువుతున్నారని శ్రీనివాస్ తెలిపారు.

# ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**సూర్య వెల్గటూర్**



జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతి ప్రవేశానికి శనివారం నిర్వహించిన పరీక్ష వెల్గటూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది. ఈ ప్రవేశ పరీక్ష కు మొత్తం 237మంది విద్యార్థులకు గాను 198మంది విద్యార్థులు హాజరు కాగా, 39మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి బ్లాక్ లెవల్ అబ్జార్వర్ బోనగిరి ప్రభాకర్ తెలిపారు.ఉదయం 11:30నుండి మధ్యాహ్నం 1:30వరకు పరీక్ష కొనసాగింది. ఈ పరీక్షకు చీఫ్ సూపరింటెండెంట్‌గా చిప్ప నందయ్య, సెంటర్ లెవల్ అబ్జార్వర్‌గా బొద్దుల రాజు కుమార్ వ్యవరించారు. స్థానిక ఎస్ ఐ ఉమసాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# ఇంటి పన్నులు సకాలంలో చెల్లించండి

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని ఇంటి యజమానులు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిల్ కమీషనర్ బట్టు తిరుపతి కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఇంటి పన్నులను నిబంధనలకు అనుగుణంగా,నల్ల బిల్లు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పన్నులు ముఖ్యమైన వనరుగా ఉంటాయని,వాటి చెల్లింపు ద్వారా ప్రజలు శ్రమశక్తితో కూడిన మరింత మెరుగైన సేవలను అందుకోవచ్చని, అదనంగా పన్నుల చెల్లింపుల విషయంలో ఏవైనా సమస్యలు ఎదురవుతుంటే, సంబంధిత మున్సిపల్ అధికారులను సంప్రదించేందుకు పౌరులు సంకోచించవద్దని ఆయన సూచించారు.చట్టపరమైన విధానాల ప్రకారం చెల్లింపులు నిర్వహించి,పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

# నామాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య పెగడపల్లి**




మండలంలోని నామాపూర్ గ్రామంలో శనివారం పద్మపాణి సొసైటీ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. మండల ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ నరేష్ పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందు పంపించేశారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలాంటి, అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మహేందర్ రెడ్డి, జాల శ్రీకాంత్ రెడ్డి, వైద్య సిబ్బంది సంధ్య, జయశీల, హరి మాలతి, చంద్రకళ, స్వప్న, లత, మణెమ్మ, పద్మపాణి సొసైటీ సభ్యులు రమేష్, సుదర్శన్, లింక్ వర్కర్స్ పద్మ సమీరా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన మాస్ట్రో విద్యార్థిని

**సూర్య-కోరుట్ల**



సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో కోరుట్ల పట్టణంలోని మాస్ట్రో కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ మీడియం విభాగంలో చదువుతున్న మదీహ మహావీన్ అనే విద్యార్థిని జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించి నట్లు మాస్ట్రో కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ తెలిపారు. జిల్లా స్థాయిలో నిలిచిన విద్యార్థిని ఉపన్యాసకులు, విద్యార్థినీలు అభినందించారు.

# రేషన్ కార్డు సర్వే సక్రమంగా నిర్వహించాలి

## - అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియలో భాగంగా చేపట్టిన సర్వేను సక్రమంగా ఎటువంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత సిబ్బందికి సూచించారు. శనివారం పట్టణంలోని ఐదవ వార్డ్‌లో సర్వే జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డిఓ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మోహన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్, మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి,మెప్మా టిఎంసి సోమిడి శివకుమార్,వార్డు ఆఫీసర్ అనిల్,సతీష్,జవాన్ ముజీబ్‌లు ఉన్నారు.

# తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా...బొమ్మల కొలువు

## - అంగరంగ వైభవంగా వేడుకలు - పాల్గొన్న డైరెక్టర్ (పా) సతీమణి సునీత

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం సెంటినరీ కాలనీ లోని సీ.ఎస్.సీ.ఓ.ఏ. క్లబ్ లో రామగుండం-3 ఏరియా సేవా, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి సుధాకర రావు, కొప్పుల విజయలక్ష్మి వెంకటేశ్వర్ల అధ్యక్షతన బొమ్మల కొలువు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్) జి.వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి సునీతవెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ముందుగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల సాంప్రదాయంగా నిర్వహించే ఈ బొమ్మల కొలువు వేడుకలు ఇప్పటికీ ఏ మాత్రం వన్నె తగ్గకుండా మహిళలందరూ ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఇది మన పూర్వీకులు ఇచ్చినటువంటి గొప్ప సాంప్రదాయమని, దీనిని భవిష్యత్ తరాల వారికి కూడా అందజేయడం మనందరి బాధ్యత అని అన్నారు. తద్వారా సంస్కృతి, సంప్రదాయాలు చిరకాలం వర్ధిల్లుతాయని అన్నారు. ప్రస్తుత జీవన శైలిని దృష్టిలో ఉంచుకుని, ఇలాంటి సంప్రదాయాలను




కొనసాగించడం ద్వారా ముందు తరాల వారు సన్మార్గంలో నడుస్తారన్నారు. ఇలాంటి వేడుకల్లో పాల్గొనేందుకు పిల్లలను, తోటి మహిళలను ప్రోత్సహించాలన్నారు. ఈ వేడుకలలో భాగంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల బొమ్మలను చక్కగా అలంకరించిన మహిళలందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం వేడుకల్లో ప్రత్యేకంగా ప్రకృతి సోయగాల నడుమ కొలువైన ఏడుకొండల వెంకన్న నేపథ్యంతో చేసిన అలంకరణ అందరినీ ఆకట్టుకుందన్నారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు మరిన్ని వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు. బొమ్మల కొలువులో భాగంగా గోదా కల్యాణం ఘట్టం, ఆదివరాహ స్వామి, లక్ష్మీనరసింహ స్వామి, వినాయకుడు, కృష్ణుడు, తదితర దేవీ దేవతల విగ్రహాలు, ఇతర అలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా క్లబ్ పరిసరాల్లో వేసిన రంగవల్లులు, పల్లె ప్రజల జీవన విధానాన్ని తెలియజేసే వివిధ ఏర్పాట్లు ఆవరణకు అందాన్ని తెచ్చిపెట్టాయి. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణులను కాపాడటం లాంటి అంశాలతో ఏర్పాటు చేసిన బొమ్మలు అవగాహన కల్పించేలా ఉన్నాయి. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో లేడీస్ క్లబ్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ-1,2 ఏరియాల సేవా అధ్యక్షురాల్లు డీ.అనిత లలిత్ కుమార్, బండి.వనజ వెంకటయ్య,కందునూరి. లలితా గుప్త, లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్.గీతా రాణి, సంయుక్త కార్యదర్శి హరిణి, కోశాధికారి ప్రసూన, కమిటీ సభ్యులు లావణ్య, నిఖిత, కోమలితో పాటు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందాలి

## - అదనపు కలెక్టర్ వేణు చారి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా అధికారులు చూడాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ వేణు చారి అన్నారు. శనివారం కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వేణు చారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వేణు చారి మాట్లాడుతూ



నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నాలుగు పథకాలు ప్రవేశపెట్టిందని అర్హుల ఎంపికను పారదర్శకంగా చేపట్టాలన్నారు. అర్హులైన లబ్దిదారులు ఎవరు తప్పిపోకుండా చూడవలసిన బాధ్యత అధికారులదే అన్నారు.సాగు ఉపయోగించే భూమికి మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథక కింద భూమిలేని నిరుపేద కూలీలకు ప్రభుత్వం రూ 12 వేలు చెల్లిస్తుందన్నారు .ఈ పథకం నిరుపేద కూలీలకే వర్తిస్తుందన్నారు.గ్రామాల్లో రేషన్ కార్డుల సర్వే పూర్తయిందని గ్రామపంచాయతీలో లిస్టు విడుదల చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మన నియోజకవర్గానికి 3,500 వచ్చాయని గ్రామాల్లో అధికారులు సర్వే జరుగుతుందని త్వరలోనే అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎండి వకీల్, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీడీవో రామ్మోహన్ చారి, మండల వ్యవసాయ అధికారి నాగార్జున, ఆర్ ఐ లు రాజేందర్, అజీమ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంలో భాగంగా శనివారం రోజు పెంచికల్ పెట్ గ్రామంలోని కమ్యూనిటీ హాల్ నందు ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంటుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, పెంచికల్ పెట్ గ్రామ కార్యదర్శి తిరుపతి, డిజిఎం (పర్సనల్ & అధికార ప్రతినిధి) ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా. మహిపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి వేణు మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సదాశయ ఆధ్వర్యంలో నేత్రదానం


**సూర్య ఓదెల**

ఓదెల మండలం కొమిర గ్రామానికి చెందిన కొత్తిరెడ్డి రాజేశ్వరమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె నేత్రాలను సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి బిష్మాచారి ఆధ్వర్యంలో సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకుకు తరలించారు. భీష్మచారి మృతురాలి కుటుంబ సభ్యులను నేత్ర దానానికి ఒప్పించడం తో వారు నేత్రదానానికి సహకరించారు. కార్యక్రమంలో మృతురాలి కుమారుడు రాజిరెడ్డి, కూతురు సరోజన, విజయ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి బస్సు డిపోకు గ్రీన్ సిగ్నల్

## - బస్ స్టేషన్ల విస్తరణకు ఆర్టీసీ బోర్డు అనుమతి

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**



CONSTRUCTION OF NEW BUS DEPOTS, BUS STATIONS AND EXPANSION OF BUS STATION

| Sl. No. | Name of Work | Cost |
|---|---|---|
| 1. | New Bus Depot at Peddapally, Peddapally Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24.<br>b) G.O. No. 915, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 11.70 Cr. |
| 2. | New Bus Depot at Eturunagaram, Mulugu Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 910/M(T&BCW)/2024, dt. 16.08.24.<br>b) Hon'ble Minister for Transport Note No. 1429/M(T&BCW)/2024, dt. 22.11.24.<br>c) G.O. No. 916, dt. 03.12.2024 of TR&B(Tr.II) Dept. | Rs. 6.28 Cr. |
| 3. | New Bus Station at Mulugu, Mulugu Dist.<br>a) Hon'ble Minister for Transport Note No. 908/M(T&BCW)/2024, dt. 16.08.24.<br>b) Hon'ble Minister for Transport Note No. 1428/M(T&BCW)/2024, dt. 22.11.24. | Rs. 5.11 Cr. |
| 4. | New Bus Station at Huzurnagar, Suryapet Dist.<br>Inspection of Huzurnagar Bus Station on 06.12.2024 by the Hon'ble Minister for Transport & BC Welfare, Hon'ble Minister for Irrigation and Hon'ble Minister for Agriculture and instructions given for construction of new Bus Station. | Rs. 3.75 Cr. |

హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఆర్టీసీ బోర్డు సమావేశంలో పెద్దపల్లి డిపో, బస్‌స్టేషన్ నిర్మాణంకు గ్రీన్ సిగ్నల్ లభించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కొత్త బస్ డిపో నిర్మాణం కోసం రూ.11.70 కోట్లు కేటాయిస్తూ జీవో నంబర్ 915 ద్వారా రాష్ట్ర ఆర్టీసీ బోర్డు అనుమతులు జారీ చేసింది. బోర్డు అనుమతి లభించిన నూతన డిపోలు, బస్ స్టేషన్లను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆర్టీసీ అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పెద్దపల్లి ప్రాంత చిరకాల స్వప్నం అయిన బస్సు డిపోను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావుతో పెద్దపల్లి ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి నూతన బస్సు డిపోకు రూ.11.70 కోట్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, బస్సు డిపో మంజూరుకు సహాయ సహకారాలు అందించిన జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల మండలి ఆవిర్భావం

**సూర్య మంథని**




తాము చదువుకున్న విద్యా సంస్థలకు సంఘీ భావంగా సేవలందించే ప్రక్రియను ఆచరించేలా మంథని పూర్వ విద్యార్థుల మండలి ఆవిర్భా వంతో కృషి చేస్తుందని కొండేల మారుతి అన్నారు. మంథని విద్యార్థి యూవత కార్యాలయంలో శనివారం జ్యోతి ప్రజ్వలనతో పూర్వ విద్యార్థుల మండలి సంస్థ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమమునకు సీనీయర్ విద్యార్థులకు పూర్వ అధ్యక్షులు తాటి బుచ్చయ్య గౌడ్ అధ్యక్షుత వహించారు. గౌరవ అతిథులుగా బోగోజు శ్రీనివాస్, కొండపాక సత్య ప్రకాశ్ నారమల్ల క్రిష్ణ, వొల్లాల అశోక్ లు ప్రసంగిస్తు మఃథని విద్యా సంస్థ లకు ఛేయూతగా నిలుస్తామన్నారు. మంథని విద్యార్థి యువత సంస్థాగత ప్రతినిది షరీఫోద్ధున్ ప్రసంగిస్తు తమతొ విద్యాభీవృద్ధికి అందరూ కలసి రావాలి అని పిలుపునిచ్చారు.

# సుందిళ్ల దేవస్థానంలో అడిషనల్ కలెక్టర్ పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామ స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ దాసరి వేణు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షములు పెద్దపల్లి జిల్లా వాసులందరికీ ఉండాలని కోరారు.

# బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత ఎన్‌టీఆర్‌దే

## - అణగారిన వర్గాలు కళ్లు తెరిచి మహనీయుల గురించి చర్చించాలే
## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**



బీసీలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావుదేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూ కర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టీ రామారావు వర్ధంతి సందర్బంగా మంథని పట్టణంలోని ఎన్‌టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేగోళపు శంకర్ గౌడ్, ఆరేపల్లి కుమార్, తగరం శంకర్ లాల్, కాగిత సమ్మయ్య, బెల్లం కొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజబాబు,మంథని లక్ష్మణ్, మాచిడి రాజుగౌడ్, దేవల విజయకుమార్, ఇర్ఫాన్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దొరికి పోతామనే భయాన్ని కలిగించాలి

## - నేరాల నియంత్రణలో సాంకేతిక అవసరాన్ని ప్రజలు గుర్తించాలి
## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**



ప్రజలు పూర్తిస్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ముఖ్యంగా నేరాల నియంత్రణకు కావలసిన ఎలక్ట్రానిక్ పరికరాలను వినియోగించడం ద్వారా దొంగతనాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా దొరికిపోతామనే భయం నేరస్తుల్లో కలుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శనివారం ఇక్కడి కమిషనరేట్ కార్యాలయంలో హోమ్ స్మార్ట్ సెన్సార్ కోసం యాంటీ థెఫ్ట్ అలారం లాక్, తలుపులు, కిటికీల కోసం మాగ్నెటిక్ యాంటీ థెఫ్ట్ అలారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇంటి దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి లాక్స్ వినియోగించుకోవడం ద్వారా చోరీలను నియంత్రించవచ్చు అని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విరివిగా అందుబాటులో ఉందని, చిన్న చిన్న వస్తువుల నుంచి పెద్ద వాటి వరకు ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ డివైస్ పైనే ఆధారపడి ఉంటున్నామని, అనునిత్యం మనిషి జీవన విధానంలో టెక్నాలజీ ఒక భాగమైపోయిందని అన్నారు. సైరన్ అలారాలు అమర్చుకోవడం ద్వారా ఇంటిలోనికి ఎవరైనా చొరబడడానికి ప్రయత్నించినట్లయితే వెంటనే అవి చేసే శబ్దాల ద్వారా దొంగతనాలను అరికట్టవచ్చునని చెప్పారు. నేరాల నియంత్రణలో సాంకేతికత అవసరాన్ని ప్రజలు గుర్తించి వినియోగించుకోవాలని, ఇంటికి తాళాలు వేసి బయటకు, ఊర్లకు వెళ్లే వారంతా గృహాల కోసం యాంటీ తెఫ్ట్ అలారం లాక్, తలుపులు, కిటికీలపై మాగ్నెటిక్ యాంటీ థెఫ్ట్ అలారం పరికరాలను అమర్చుకోవాలని సూచించారు. దీంతో చోరీలకు పాల్పడే నిందితులు వారి ప్రయత్నాన్ని ప్రేమించుకోవడం జరుగుతుందని, ఆకస్మికంగా వాటి నుండి వచ్చే అలారం శబ్దంతో భయం కలిగి పారిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇంటిలోని గ్యారేజ్ డోర్స్, సైడ్, బ్యాక్ డోర్స్, గ్లాస్ గార్డెన్ డోర్స్, సెల్లార్ డోర్స్, సేఫ్ డోర్స్, కార్యాలయాలు, గిడ్డంగులు, కర్మాగారాలు వంటి పారిశ్రామిక ప్రాంతాలు, నివాస గృహాలు, గ్యారేజీలు, దుకాణాలు, రెస్టారెంట్లు, హోటళ్లతో సహా వాణిజ్య ప్రాంగణాలు, ఏదైనా నిల్వ ఉంచే గోడౌన్ డోర్, విండోలకు అలారాలను మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటి చుట్టూ ఉన్న గ్రౌండ్ ఫ్లోర్ కిటికీలపై విండో అలారాలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, ఈ అలారం సెక్యూరిటీ గ్యాడ్జెట్ అలారం సిస్టమ్, బజర్, బ్యాటరీ లు లభిస్తాయని, వీటిని ఎలా ఉపయోగించాలి అనేది సొంతంగా యూట్యూబ్ లో వీడియోలు చూసి తెలుసుకోవచ్చు అని అన్నారు. అందుబాటు ధరలో ఉండే ఎలక్ట్రిక్ అలారాలను ప్రజలు కొనుగోలు చేసి ప్రాంతాలలో ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలను దాదాపుగా అరికట్టే అవకాశం ఉంటుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో కమిషనరేట్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఫిర్యాదులపై విచారణ

**సూర్య జగిత్యాల**



తమను నిరాదరిస్తున్న కుమారులపై వయోవృద్ధుల సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకోవాలని జగిత్యాల ఆర్డీవో మధుసూదన్‌కు జగిత్యాల డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల వృద్ధులు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు ఆర్డీవో ఆదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఏ.ఓ.తఫజుల్ హుస్సేన్ విచారణ నిర్వహించారు. గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన జెరిపోతుల అంజయ్య, పెగడపల్లి మండలం రాములపల్లి గ్రామానికి ఉప్పుల లచ్చయ్య,ఎండపల్లి మండలం ముంజం పల్లి గ్రామానికి చెందిన బైరం భూమవ్వ, ఎండపల్లి గ్రామానికి చెందిన బైకని లచ్చవ్వల తదితర, కుమారులను, కూతుర్లను, కోడళ్లను విచారించారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విచారణకు ముందుగా వృద్ధులైన తల్లిదండ్రులను పోషించకుండా నిర్లక్ష్యం చేస్తున్న వారి కుమారులకు, కోడళ్లకు, కూతుర్లకు,అల్లుళ్ళకు 2007 సంరక్షణ చట్టం,నియమావళి 2011, సెక్షన్ 24 పై ఆ వృద్ధ తల్లిదండ్రుల పక్షాన ఏ.ఓ.ముందు తన వాదనలు వినిపించారు. ఏ.ఓ.మాట్లాడుతూ ట్రిబ్యునల్ తీర్పులు పాటించని వారిపై,నోటీసులు ఇచ్చినా హాజరు కానివారిపై చట్టపర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బక్కశెట్టి సాయి దామోదర్ అనే తండ్రిని కొడుతున్న కొడుకు మారుతి, కోడలు గంగవ్వలపై వృద్ధుల సంరక్షణ చట్టం సెక్షన్ 17(1) ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగిత్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ విచారణలో సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య, కౌన్సెలింగ్ అసిస్టెంట్ వెల్ముల ప్రకాష్ రావు, ట్రిబ్యునల్ సెక్షన్ అసిస్టెంట్ పద్మజ తదితరులున్నారు.

## ఎల్ ఓ సి అంద చేసిన జువ్వాడి కృష్ణారావు

**సూర్య- కోరుట్ల**



మల్లాపూర్ మండలం సిరిపూర్ గ్రామానికి చెందిన ఎన్ లక్ష్మి అనారోగ్యానికి గురవగా ప్రభుత్వం (సీఎం ఆర్ ఎఫ్) ముఖ్య మంత్రి సహాయని ద్వారా వైద్య చికిత్స కోసం లక్షయాభై వేల రూపాయలుప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు విన్నపం మేరకుఎల్ ఓ సి మంజూరు కాగా ఈ ఎల్‌ఓసి పత్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారంకోరుట్ల పట్టణం లోని కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో బాధిత కుటుంబీకులకు అందచేశారు. ఈ కార్యక్రమంలోసుద్దు అమృత, సురేందర్, నల్ల బాపు రెడ్డి, నల్ల శ్రీనివాస్, నే మురి భూమయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ధర్మపురి మండల కేంద్రంలోని నంది కూడలిలో శనివారం ఘనంగా నిర్వహించారు. దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ సభ్యులు ఉప్పుల రామకృష్ణయ్య, నాయకులు గుండారపు రాజశేఖర్, తిరుమందాసు శ్రీనివాస్, సత్తయ్య, ఒజ్జల పుల్లయ్య శాస్త్రి పాల్గొన్నారు.

## సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామ గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యం లో కళ్యాణ మంటపానికి అదనపు పనుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా రమేష్ గౌడ్,సంఘ సభ్యులు నాయిని దేవయ్య,నాయిని అంజయ్య, మరిపెల్లి శ్రీనివాస్, నేరెళ్ళ గంగాధర్,మరిపెల్లి శ్రీనివాస్, పోతవేణి సత్యనారాయణ,జవ్వాజి నరసయ్య,నాయిని శ్రీనివాస్, జవ్వాజి సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసిన ఎస్ఐ

**సూర్య-కోరుట్ల**



కథలాపూర్ మండలానికి చెందిన భైర దుర్గ ప్రసాద్ దుంపేట గ్రామము, అర్పెల్ల మహేష్ గంభీర్పూర్ గ్రామము అనువారు గత డిసెంబర్ నెలలో కోరుట్ల పట్టణంలో ఫోన్‌లు పోగొట్టుకున్నారు. ఈ మేరకు వెంటనే కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌లు రికవరీ చేసి శనివారం బాధితులకు ఎస్సై శ్రీకాంత్ అందజేశారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్లో సంప్రదిస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## డ్రైవింగ్ చేస్తూ స్పృహ తప్పిన డ్రైవర్

**- తప్పిన పెను ప్రమాదం**

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి నుండి రాయికల్ వెళ్తున్న మెట్‌పల్లి డిపో ఆర్టీసీ అద్దె బస్సులో ప్రయాణికులకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. టీజి 02 యూబి 0228 ప్రైవేట్ హైర్ బస్ డ్రైవర్ సతీష్ డ్రైవింగ్ చేస్తుండగా ఒక్కసారిగా నీరసంతో కళ్ళు తిరగడంతో అప్రమత్తమైన డ్రైవర్ బస్‌ను పాత బస్ స్టాండ్ వద్ద రోడ్ పక్కకు నిలపడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. నీరసంగా ఉన్న డ్రైవర్‌ను ప్రయాణికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న డ్రైవర్‌ను డిపో మేనేజర్ దేవరాజు పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బస్‌లో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదని డీఎం తెలిపారు. వేరే డ్రైవర్‌ను ఏర్పాటు చేసి ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని అంబారిపేట బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగ సామాజిక సేవకుడు, సముద్రాల రమేష్ గుప్త ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## మండలంలో సాగు చేయని భూములపై వ్యవసాయ,పంచాయతీ,రెవెన్యూ, సర్వే చేస్తున్న సిబ్బంది

**సూర్య ఎండపల్లి**



మండలంలో సాగు చేయని భూములను గుర్తించేందుకు సర్వేలో భాగంగా,శనివారం ముంజంపల్లి శానబండ, పాతగూడూర్, సూరారం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో, రైతు భరోసా పథకంలో భాగంగా పంటల సాగుకి అనుకూలంగా లేని భూముల సర్వేను వ్యవసా య, రెవెన్యూ పంచాయతీ రాజ్ శాఖల సిబ్బంది కలిసి సంయుక్తంగా సర్వే నిర్వహించి, పరిశీలించి,సాగుకు అనుకూలంగా లేని భూముల వివరాలు నమోదు చేస్తున్నారు,.క్షేత్రస్థాయి సర్వేలో లే అవుట్లుగా మారిన భూములు, రోడ్లు,పరిశ్రమలు, ఇటుక బట్టీలు, రాళ్లు, రప్పలు, గుట్టలతో ఉండి, పంటలు సాగు చేయని భూములు, గుర్తించి రైతు భరోసా,జాబితా నుంచి తొలగిస్తారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు,సందీప్, మౌనిక, లావణ్య,అలాగే రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది,తాజా మాజీ సర్పంచ్ పల్లె అశోక్, బుచ్చి లింగయ్య, రాజేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు గ్రామ మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి సురేందర్ రెడ్డి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.వార్షిక పరీక్షల్లో ఉపయోగపడే విధంగా ఇంగ్లీష్ పుస్తకాలను విద్యార్థులందరికీ స్వచ్ఛందంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రాను న్న పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు,ఉపాధ్యాయులు మాజీ ఎంపిటిసి సురేందర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మయ్య,శంకరయ్య,వినోద్, నరహరి,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెమెరా క్లబ్ సభ్యులకు సన్మానం

**సూర్య-కోరుట్ల**



జగిత్యాల జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘంలో వివిధ పదవులు పొందిన కోరుట్ల ఫోటోగ్రాఫర్లను శనివారం కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులుగా కొక్కుల మురళి, జిల్లా కోశాధికారిగా అంగరి వంశీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కటుకం శివ, బోడికే సతీష్ లను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు అలువాల శంకర్, చలిగంటి వినోద్, నల్ల శివ, దొంతుల రాము, బండ్ల సురేష్, భారతాల నరేందర్, పుప్పాల రాజేందర్, బింగి శేఖర్, నల్ల రఘు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో ఉన్న అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధి పనులపై మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక దృష్టి శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి టౌన్‌షిప్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అంగారిక టౌన్‌షిప్‌లో 2 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వంటి ప్రాథమిక మౌలిక వసతులపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించి, తగు సూచనలు చేశారు. భగీరథ పైప్‌లైన్ రోడ్డు మధ్యలో విస్తరించినందున, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ,అంగారిక టౌన్‌షిప్ వాసుల సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, ప్రతి పనిని సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం మా బాధ్యత అని తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం పాటించడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అంగారిక టౌన్‌షిప్ అభివృద్ధికి సంబంధించిన అన్ని చర్యలను వేగంగా పూర్తి చేసి అంగారక వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇవి స్థానికుల అభివృద్ధికి ఊతమిచ్చే చర్యలుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కుంట రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బుధారపు శ్రీనివాస్, మాచర్ల అంజయ్య, దావు సంపత్ రెడ్డి, పోలు రాము, మాచర్ల శ్రీనివాస్, సాధిక్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**సూర్య, చొప్పదండి**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం జరిగిన జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 6806 మంది దరఖాస్తు చేసుకోగా 5064 మంది పరీక్ష వ్రాసారు. ఉమ్మడి జిల్లాలో 43 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. పరీక్ష ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికారులు, సిబ్బందికి ప్రిన్సిపాల్ మంగతాయారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కాంపౌండ్ వాల్ పనులకు శంఖుస్థాపన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడో వార్డులో కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శంఖుస్థాపన చేశారు. 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాంపౌండ్ వాల్ పనులను ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్, ముక్క రమేష్, ఏఈ సాంబరాజు, నాయకులు కొలిపాక శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి గత కక్ష్యలకు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదు

**సూర్య గంగాధర**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంపై మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ చేసిన అనుచిత వాక్యలకు యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంటి ముట్టడి కార్య క్రమం చేపట్టినందుకు వారి మీద కేసు పెట్టడం సరికాదని, వ్యక్తి గత కక్ష్యతో కవ్వింపు చర్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి కుమారస్వామి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటివి కొనసాగితే జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రాజకీయంగా నిన్ను నియోజకవర్గంలో తిరగనియ్యం అని అన్నారు. బిఆరెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రాష్ట్రంలో ఎక్కడ లేని అవినీతి ఈ నియోజకవర్గంలో జరిగిందని అన్నారు. గతంలో కాంగ్రెస్ శ్రేణుల మీద అనేక దాడులు చేయించినా, ఎలాంటి కేసులు పెట్టలేదన్నారు. అధికారం కోల్పోగానే వింతగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఇలాంటి దురాగత చర్యలు చేస్తే యూత్ కాంగ్రెస్ సైనికులు కూడా మీ లాగే వ్యక్తిగతంగా తీసుకుంటారన్నారు. గతంలో బిఆరెస్ చేసిన అవినీత అంతా బయటికి లాగుతాం అన్నారు. చిన్న కార్యకర్త నుండి మొదలుకొని పెద్ద నాయకుని వరకు అందరి దగ్గర కమీషన్ లు తీసుకున్నారని ఆరోపించారు. అతి వినయం నటిస్తూ నియోజకవర్గం అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ని జీర్ణించుకోలేక పోతున్నరన్నారు. ఎన్ని రాద్ధాంతాలు చేసి ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తప్పుడు ఆరోపణలతో మాట్లాడితే చూస్తూ ఊరుకోమని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలీ పని చేసుకునే వారికి దాత నీరజా యాదగిరి సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ విష్ణు ప్రియ పాల్గొనడం జరిగింది.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునికి సన్మానం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కోర్కల్ గ్రామ వివిధ సంఘాల నాయకుల ఆధ్యర్యంలో వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన ఎక్కటి రఘుపాల్ రెడ్డిని శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు గ్రామంలోని పలు విషయాలు, ఇతర సమస్యలను అధ్యక్షుడి దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటి పరిష్కారానికి కృషిచే స్తానని రఘుపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రి కుమార్, రామలింగం, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శివాలయంలో బోర్ ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని శివాలయంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సహకారంతో శనివారం బోరు వేశారు. బోరు బావి తవ్వించడానికి సహకరించిన ప్రణవ్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల సంపత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, చొప్పదండి విజేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా హరి ప్రసాద్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తలకొక్కుల హరిప్రసాద్‌ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని విద్యానగర్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యుల ప్రయోజనాల గురించి చర్చించారు. అనంతరం హరిప్రసాద్‌ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం కోసం, సంఘ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, కార్యదర్శి సిరి రవన్న, సలహాదారు కేదార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మాచర్ల రాజు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు యాకుబ్ అలీ, ప్రధాన కార్యదర్శి దూలం చిరంజీవి, శ్రీశైలం, వొడపల్లి రాజు, మధుకర్, ఎడ్ల కుమార్, భాషబోయిన రాజేష్, బింగి మురళి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పివి విగ్రహ ఏర్పాటుకు సహాకరించాలని కలెక్టర్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**



పివి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే స్వర్గీయ మాజీ ప్రధాని పివి నరసింహా రావు విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి శనివారం పివి సేవా సమితి నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ మేధావి అయిన పివి కి మనం సరైన గుర్తింపు, గౌరవం ఇవ్వడానికి ఆయన విగ్రహం ఏర్పాటు చేయడానికి తలపెట్టామని, దానికి సహకరించాలని ఆ వినతి పత్రంలో కోరారు. కలెక్టర్ సైతం విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల మనోజ్ కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నేత గోలి చంద్రారెడ్డి దుర్మరణం

**- ప్రమాదస్థలిని సందర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య తిమ్మాపూర్**





కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోలి చంద్రారెడ్డి (55) దుర్మరణం చెందారు. బైక్‌పై వెళుతున్నప్పుడు కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హుటాహుటిన ప్రమాదస్థలికి చేరుకున్నారు. శోకసముద్రంలో మునిగిపోయిన చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. అంతేకాకుండా చంద్రారెడ్డి ఆకస్మిక మృతిపట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే సత్వరమే శవపంచనామా జరిపించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించే ప్రయత్నం చేశారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు ఎల్ఎండి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదస్థలిని సందర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వీరచంద్రారెడ్డి, తిరుపతి, నోముల అనిల్ తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే తనిఖీకై వార్డు సభలు


**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక కోసం ఈనెల 21, 22వ తేదీలలో హుజురాబాద్ పట్టణంలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్న 30 వార్డుల నుండి 14 ప్రదేశాలలో వార్డు సభలు నిర్వహించి అందులో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ప్రజల ముందు చదివి నిజనిర్ధారణ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రజలు వార్డు సభలకు హాజరుకావాలని ఆయన కోరారు. 21వ తేదీ మంగళవారం రోజున 16 వార్డుల్లో, 22వ తేదీ బుధవారం రోజున 14 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించడం జరుగు తుందని, ఈ సభలకు ఆయా వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు, ప్రజలు హాజరుకావాలని ఆయన కోరారు.

## దరఖాస్తుదారులు అందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలో కొత్త రేషన్ కార్డులు కోసం 3వేల మంది దరఖాస్తు చేసుకుంటే కేవలం 790 మందికి మాత్రమే కొత్త కార్డులు మంజూరు చేస్తున్నట్లు జాబితా ప్రకటించారని మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాగంపేట గ్రామం లో 290 కుటుంబాలు నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 69 కుటుంబాలకే నూతన కార్డులు మంజూరు చేసినట్లు జాబితా ప్రకటించారని కృష్ణారెడ్డి ఆరోపించారు. 69 కుటుంబాలతో పాటు అర్హులైన మిగితా 221 కుటుంబాలు మొత్తం 290 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని స్థానిక బిజెపి నాయకులతో కలిసి గ్రామ కార్యదర్శికి శనివారం వినతి పత్రం సమర్పించారు.

# ప్రభుత్వ విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

**- పాఠశాలలు, హాస్టళ్లను తనిఖీ చేయాలి - కార్యక్రమాల నిర్వహణకు క్యాలెండర్ రూపొందించాలి**

**- పాఠశాలలో విటమిన్ గార్డెన్ తప్పనిసరి - ఎంఈవోల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని, అందుకు ఏ సౌకర్యాలు కావాలన్నా సమకూరుస్తామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మండల విద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలలు, హాస్టళ్లను తరచుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. చిన్న చిన్న మరమ్మతులను ఎప్పటికప్పుడు చేయిస్తూ విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలని సూచించారు. హాస్టళ్ళను తనిఖీ చేస్తూ తనిఖీ రిపోర్ట్ ప్రతినెలా సమర్పించాలన్నారు.ప్రతి విద్యార్థికి క్రమశిక్షణ, పరిశుభ్రత నేర్పిస్తూ భోజనం వృధా చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు తరగతుల వారీగా బ్యాడ్జీలు అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేయాలన్నారు. శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ సూచనలతో ఎకో క్లబ్, కాన్షియస్ క్లబ్, ప్రహరీ క్లబ్ ల ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలతో క్యాలెండర్ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాలను అన్ని స్కూళ్లలో నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్పులకు తీసుకెళ్లాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులకు తీసుకెళ్తే వాళ్లకు ఎంతో జ్ఞానం, అనుభవం వస్తుందన్నారు.స్నేహితలో భాగంగా విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై, కెరియర్ ఆప్షన్స్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జెన్య ఫౌండేషన్ అందించిన సైన్స్ కిట్లను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు అన్ని అంశాలు నేర్పించాలన్నారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌లో శిక్షణ పొందిన విద్యార్థులతో పండుగలకు అనుగుణంగా సామాగ్రి తయారు చేసి ప్రదర్శన నిర్వహించాలన్నారు. ఇందులో సంబంధిత ఉపాధ్యాయులను భాగస్వాముల్ని చేయాలన్నారు. ప్రతి ఎంఈఓ పాఠశాలలతో పాటు అక్కడే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించాలని చెప్పారు. హెచ్ఎంల నుంచి నివేదిక తెప్పించుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పాఠశాలకు అందిస్తున్న చెకుముకి మ్యాగజైన్లను విద్యార్థులు చదివేలా చూడాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో విద్యార్థుల ప్రగతి ఉపాధ్యాయులు చెప్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. బడి బయట ఉన్న చిన్నారుల వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. వలస కూలీల పిల్లలకు చదువు చెప్పించాలన్నారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.పాఠశాలల్లో విద్యార్థులకు సందేశాత్మక చిత్రాలు చూపించి రివ్యూ రాసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన కార్యక్రమాల ప్రగతిని చర్చించారు. డాగ్ బైట్ ఓరియంటేషన్, టెడ్ ఎడ్, ఒలింపియాడ్, స్నేహిత, స్కిల్ డెవలప్మెంట్, ప్రైవేట్ పాఠశాలలతో ఎంఓయూ ఒప్పందం, జెన్య ఫౌండేషన్ శిక్షణ, సైన్స్ ల్యాబ్, సైన్స్ కిట్లు, స్వర మాధురి, యాంకరింగ్, కోడింగ్, వర్క్ ఎడ్యుకేషన్, సీడ్ బాల్, వర్మి కంపోస్ట్, కంప్యూటర్ శిక్షణ, సైన్స్ మ్యూజియం, ఒకేషనల్ ఎడ్యుకేషన్, ఎకో క్లబ్స్, జేసీఈసీ క్లబ్, కాన్షియస్ క్లబ్, బుధవారం బోధన, మూవీస్ క్లబ్, పీటీఎం, టీఎల్ఎం, మ్యాథ్స్ టీచర్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం, కేజీబీవీల్లో వాయిస్ ఫర్ గర్ల్స్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కృష్ణస్వామి, ఎంఈఓలు పాల్గొన్నారు.





## జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రామగుండం వైద్య కళాశాల పరిధిలోని ఆసుపత్రిలో రోగులతో ఆసుపత్రి సిబ్బంది ప్రవర్తించే తీరు తదితర అంశాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆసుపత్రిలోని లేబర్ రూమ్, ఎం.ఐ.సి.యూ, నూతనంగా నిర్మించిన బ్లాక్ లోనే మెడికల్ వార్డు, ఐసియూ లను కలెక్టర్ పరిశీలించి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ మరింత మెరుగ్గా పారిశుధ్యం పనులు జరగాల్సిన అవసరం ఉందని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యులు విధినిర్వహణ సమయంలో అందుబాటులో ఉండాలని, ఔట్ పేషెంట్ వచ్చే సమయంలో డాక్టర్ లు అందుబాటులో ఉండాలని, ఆసుపత్రిలో అవసరమైన ప్రజలకు శస్త్ర చికిత్సలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో గల నర్సింగ్ కళాశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న తరగతుల వివరాలపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్ఎంఓ డాక్టర్ రాజు, డాక్టర్ రేణుక, డాక్టర్ అశోక్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ సుశీల తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు - సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ**

**సూర్య-పెద్దపల్లి ప్రతినిధి**





ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ప్రభుత్వధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్స్‌లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గనికి సంబంధించిన 368 మంది లబ్దిదారులకు (1,012,7500 /-)1 కోటి 12 లక్షల 7 వేల 500 /- రూపాయల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ తాను గెలిచిన సంవత్సరం కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం ఆనందదాయకమైన అంశం అని అన్నారు. ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని నియోజకవర్గంలో ఎక్కడ అవినీతి లేకుండా పాలన సాగిస్తున్నారని తెలిపారు. ధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయడం జరిగిందని, ఇసుక మాఫియా మట్టి మాఫీయా లేకుండా తాను నిక్కచ్చిగా ప్రజలకు ఉచితంగా పంపిణీ సాగిస్తున్నానని అన్నారు. జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడం మన ప్రాంతానికి బస్సు సౌకర్యం అన్ని గ్రామాలకు కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన నియోజకవర్గానికి కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు మంజూరు చేశారని రానున్న కాలంలో గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలు సైతం తన వెంట ఉన్నంతకాలం తాను నిజాయితీగా పాలన సాగిస్తానని సందర్భంగా పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ రేషన్ కార్డు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, తహసీల్దార్ రాజ్ కుమార్,నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, కడర్ల శ్రీనివాస్,సమా రాజేశ్వర్ రెడ్డి, సందనావేణి రాజేందర్, చిలుక సతీష్, భూతగడ్డ సంపత్, ధరవేనా నర్సింగ్ యాదవ్, కూర మల్లరెడ్డి కొమ్ము పోచలు,తులా మనోహర్ రావు పట్టణ కౌన్సిలర్లు మరియు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల నియంత్రణయే ఖాకీ కిడ్స్ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**




సైబర్ నేరాల నియంత్రణయే లక్ష్యంగా విద్యార్థి దశ నుండి విద్యార్థులకు సైబర్ నేరలపై,ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కల్పించి సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాడమే లక్ష్యంగా ఖాకీ కిడ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ఖాకీ కిడ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,లైబ్రరీ చైర్మన్ సత్యనారాయణ, అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి,విద్యార్థులు,పోలీస్ అధికారులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూఎక్కడైతే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయో అక్కడే అభివృద్ధి సాధ్యంమని, పోలీసు శాఖ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందని, జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు చేరువగా యువతకు క్రీడా పోటీలు, ఆరోగ్య శిబిరాలు,డ్రైవింగ్ లైసెన్స్,సీసీ కెమెరాల ఎర్పాటు మొదలగు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ,శాంతి భద్రతల పరిరక్షణతో పాటుగా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా జిల్లా పోలీసులు పని తీరు అభినందనీయమని అన్నారు.ప్రస్తుతం ట్రాఫిక్ నియమలపై శిక్షణ ఇచ్చి జిల్లాలో ఉన్న అన్ని కళాశాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు ఇంటర్నెట్ దుర్వి నియోగం,ఆన్‌లైన్ మోసాలు,సైబర్ మోసాల భారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఖాకి కిడ్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తల్లి దండ్రులకి,కుటుంబ సభ్యులకు,ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు మంచిని స్వీకరించి చెడుకు దూరంగా ఉండాలని, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్ లో ఉన్నత స్థానాల్లో స్థిర పడి తల్లితండ్రులకు,పుట్టిన ఊరికి గొప్ప పేరు తీసుకురావాలని,సంకల్పం, మనోబలం ఉంటే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చాని అన్నారు.విద్యార్థుల జీవితంలో పదవ తరగతి పరీక్షలు మొదటి అడుగని,మార్చ్ లో నిర్వహించే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ స్వరూప,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ,శ్రీనివాస్,వీరప్రసాద్, శ్రీనివాస్,ఆర్.ఐలు మధుకర్,రమేష్,ఎస్.ఐలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో ఊరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఎండపల్లి**



కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని మృతి చెందిన సంఘటన శనివారం ఎండపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై ఉమాసాగర్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన మానుపాటి రమేష్ (38) కు కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన పద్మతో వివాహం జరిగింది. 2017 నుండి భార్యాభర్తల మధ్య తరచూ వివాదాలు రాగా గతంలోనే కేసు నమోదు అయింది. అప్పటినుండి మృతుడు రమేష్ తన భార్య, పిల్లలతో కలిసి వెదురుగట్టలోనే నివాసం ఉంటున్నాడు. గత మూడు నెలల నుండి తన సొంత గ్రామం ఎండపల్లికి వచ్చి తన తల్లితో అక్కడ కలిసి ఉండడం ఇష్టం లేదని మదనపడేవాడని తెలిపారు. శనివారం ఉదయం తన ఇంటి సమీపంలో రబ్బర్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తన తల్లి మానుపాటి లచ్చవ్వ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య వేములవాడ

క్రీడాకారులు ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం వేములవాడ పట్టణ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన ఎదుర్కొనికి దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాశం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు. మన ప్రాంతం కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు పెట్టింది పెరన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రిడలపట్ల మక్కువ పెంచుకోవాలని





అన్నారు. క్రీడాకారులు మ్యాట్లు కావాలని కోరగానే షాప్ చైర్మన్ శివసేన రెడ్డితో మాట్లాడగా తప్పకుండా ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని, రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. కబడ్డి,వాలీబాల్ స్టేట్ మీట్‌కు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. గంజాయి రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని మార్చడానికి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. ప్రతిభా ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం తరుపున ప్రోత్సాహకం అందించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. గతంలో నూకలమర్రి గ్రామంలో స్టేట్ మీట్ నిర్వహించినప్పుడు శ్రీధర్ బాబు వచ్చారని గుర్తు చేశారు.మన ప్రాంతంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం లో స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం చేస్తే ఇతరులు వాట్సాప్ యూనివర్సిటీలో ప్రారంభం చేసి ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రి రెడ్డి, జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు ముస్కు మల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డు రాములు, సెక్రటరీ తిరుపతి,పట్టణ సీఐ వీరా ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సంఘ స్వామి యాదవ్, వకలాభరణం శ్రీనివాస్, కౌన్సిలర్లు, యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో రాజేందర్ పై విచారణ

### - జెడ్పి డిప్యూటీ సీఈవో ఎం గీత

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట ఎంపీడీవో రాజేందర్ పై జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో ఎం గీతా శనివారం గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. గత సంవత్సరం ఆగస్టు 15న దుస్తులు కొనుగోలు చేస్తామని జీరో అకౌంట్‌లో నుండి రూ. 1లక్ష 93వేల రూపాయలు డ్రా చేసి ఇప్పటి వరకు అందించలేదని, విధులలో ఎంపీడీవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని జిల్లా కలెక్టర్కు డిసెంబర్ 19న అంబేద్కర్ సేవా రత్న జాతీయ అవార్డు గ్రహీత మంగలి చంద్రమౌళి ఫిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎంపీడీవో పై విచారణ చేపట్టారు.ఈవో పిఆర్డి, పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ కార్మికులు గ్రామపంచాయతీ డ్రైవర్లతో స్టేట్మెంట్లు డిప్యూటీ జెడ్పి సీఈవోరికార్డు చేసుకున్నారు. ఫిర్యాదుదారుడైన మంగలి చంద్రమౌళి అన్ని విషయాలపైన సమగ్రంగా విచారణ జరిపారని అన్నారు. గ్రామపంచాయతీ జీరో అకౌంట్ నుండి డ్రా చేసిన డబ్బులను రికవరీ చేయాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న ఎంపీడీవోపై చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలన్నీ ప్రజలకు అందే విధంగా విధులను నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత మంగలి చంద్రమౌళి అన్నారు.

## ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదవాలి

### - ఇంటర్మిడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్

సూర్య. ఇల్లంతకుంట



ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి రానున్న మార్చి లో జరగబోయే వార్షిక పరీక్షల్లో మంచి ప్రవీణ్యాత కనబర్చాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ విద్యాధికారి కళాశాలను సందర్శించారు. అనంతరం కళాశాల ఆవరణలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ నే కీలకమైందని, ప్రతి సబ్జెక్ట్ పై ప్రణాళిక బద్ధంగా, క్రమశిక్షణ అలవర్చుకొని, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపాల్ దేవరాజం,అధ్యాపక బృందం తో ప్రత్యేక సమావేశమై ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోని 90 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష ఫీజు చెల్లించిన విద్యార్థులందరూ హాజరయ్యాలే చర్యలు తీసుకోవాలని సూచించారు. విధ్యాపరంగా వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సబ్జెక్టల వారీగా ఉత్తీర్ణత శాతం పెంచాలని అధ్యాపకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజాం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నంది అవార్డు గ్రహీతకు సన్మానం

సూర్య గంభీరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన జాతీయ నంది అవార్డుగ్రహిత సామాజిక సేవా కార్యకర్త మా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్‌ని వృద్ధాశ్రమంలో శనివారం శాలువాతో ఆత్మీయ సన్మామం చేశారు. ఈ కార్యక్రమంలో చాయ్ దునియా మేనేజింగ్ డైరెక్టర్ బండ సుదర్శన్, నాయకులు బండ రమేష్, చేరిపల్లి సతీష్, బండ శేఖర్‌లు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

సూర్య చందుర్తి



చందుర్తి మండల కేంద్రంలో (టీఎస్ యుటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవి ష్కరణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించారు. మండల మానవ వనరుల కేంద్రంలో ఈ సందర్భంగా టీ ఎస్ యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి మొలిగె శంకరయ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్న సర్వీస్ పర్సన్స్ గౌరవ వేతన బడ్జెట్ను త్వరగా విడుదల చేసి హెచ్ఎంల అకౌంట్లో జమ అయ్యేలా చూడాలని, పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డి.ఏ. లను ప్రకటించి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయుల వేతన సవరణ చేయాలని, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముకేశ్, నరేష్, రవికుమార్, బాలకిషన్, దేవరాజు రమేష్, తిరుపతిలు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం

సూర్య. ఇల్లంతకుంట

నేడు ఇల్లంతకుంటలో ఏమ్మార్పీఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించతలపెట్టినట్లు ఏమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు,ప్రధాని కార్యదర్శి సావనపల్లి శంకర్‌లు శనివారం ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 07న హైదరాబాద్ లో వెయ్యి గొంతులు- లక్ష డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకై,ఏమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల స్థాయి కార్యకర్తల సమావేశాన్ని వైశ్య భవన్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభం అవుతుందని,రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరవుతున్నారని, గ్రామ, మండల సీనియర్ నాయకులు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య వేములవాడ



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేస్తామని, ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా అమలు చేస్తామన్నారు. త్వరలోనే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.

## శివదిక్ష సత్రంకు క్వింటాలు బియ్యం వితరణ

సూర్య వేములవాడ



వేములవాడ పట్టణంలోని శివదిక్ష సత్రంకు వాసలమర్రి గోపి శనివారం క్వింటల్ బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ వాసలమర్రి గోపికి రాజన్న ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్రం గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, కోశాధికారి బీజేపీ పట్టణ అధ్యక్షులు డా.రాపెల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రమణయ్య, ఇంచార్జి కనుకయ్య, గురుస్వామి తమ్మల బీమన్న పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం నిజామా బాద్‌లో మాలమహా నాడు మండల ఉపాధ్యక్షుడు మాదాసు భూమయ్య తల్లి మాదాసు శాంతవ్వ ఇటీవల మృతి చెందగా శనివారం మాల మహానా డు మండల అధ్యక్షుడు మందాల శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామ ర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర ఆగేష్, ఎడ్ల సుధాకర్,కులేరు చంద్రయ్య.ఎరవెల్లి ప్రసాద్. మండల యూత్ అధ్యక్షులు మాసం జనార్ధన్, బత్తుల స్వామి.అంగూరి శంకర్,లక్ష్మన్, పర్శరాములు, పులి రాజు తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య బోయినపల్లి



బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ఎంపీ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండలంలో 23 గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఒక కోటీ 15 లక్షల రూపాయల నిధులు కేటాయించరు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి సంజయ్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పర్శరాములు, బిజెపి మాజీ మండలాధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడేది బీజేపీ ప్రభుత్వం అని, దేశాభివృద్ధిలో గ్రామాల అభివృద్ధి కీలకం కాబట్టి కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్య క్రమంలో బీజేపీ కరీంనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారీ, బొంగాని అశోక్ గౌడ్, సుంకపాక ప్రభు, శ్రీనివాస్ రెడ్డి, రాజురి కిరణ్, కళ్యాణం అనిల్, సింగరి వెంకటేష్, గంగాధర్ చారి, అనిల్, సాయికుమార్, రాజేశం, మెరుపుల గంగాధర్, రామానుజం, ధర్మేందర్, అజయ్, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

